# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 06 మే, 2025 | పేజీలు : 06


## మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మున్సిఫల్ అధికారులతో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సరపరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ద ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు మంచి నీటిని అందించాలని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ,రానున్న వానకాలం దృశ్య పూడికలు తీసి రహదారులపై వర్షపు నీరు నిలవకుండా ,పాదాచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పట్టణాల్లో వీధి దీపాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ,వీధి దీపాలు లేని చోట అమర్చాలని సూచించారు. డంపింగ్ యార్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షకాలంను దృష్టిలో ఉంచుకొని డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు సమస్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అదికారులు స్పదించి వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ చౌవన్ , డిఇఇఇంతియాజ్, ఆర్ వెంకటేశ్వర్లు ,జీవి శ్రీనివాస్ విఠల్ శ్రవణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఎంతమంది పుడుతారో, ఎంతమంది మరణిస్తారో....
# చరిత్రకెక్కేది కొంతమందే

రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షురాలు వెన్నెల

పిల్లుట్లలో శివాజి విగ్రహావిష్కరణ





**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఈ భూమిమీద ఎంత మంది పుడుతారో ఎంతమంది మరణిస్తారో తెలియదు కానీ చరిత్రకెక్కేది కొంతమందేనని రాష్ట్ర సాంస్కృతికశాఖ అధ్యక్షురాలు వెన్నెల అన్నారు. సోమవారం మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ తన జన్మదినం సందర్భంగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఛత్రపతిశివాజి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షురాలు వెన్నెల, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చదువుకోవాలని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మన ఓటు హక్కే మన ఆయుధమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 90వేల కులాలు ఇంకా పరిగణంలోకి రాని కులాలు అన్ని ఏకమై బిజెపి కుట్రను తప్పి కొట్టాలంటే అన్ని కులాలు ఎకైమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం బండారి గంగాధర్ సమాజానికి తనవంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేసి అభినందించారు. అంతకు ముందు బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా నర్సాపూర్ నుంచి పిల్లుట్ల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, బండారి ప్రవీణ్, బండారి నగేశ్, గొల్లపల్లి నర్సింలు, బేస్త ముత్యాలు, బేస్త ఎల్లం, మాల మహానాడు సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు
# సమన్వయంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారును ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ప్రజావాణి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో నిర్వయిస్తున్మన ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో భాగంగా ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి సర్వే పక్కాగా జరిగే విధంగా చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని, మరో 15 రోజులు కీలకమైనందున అధికారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కొనుగోళ్లు సజావాలు జరిగేటట్లు చూడాలన్నారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్య నిర్వాహణలో కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవి కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన, శరీరం, నిర్జలీకరణకు గురి కాకుండా నీరు అధికంగా సేవించాలన్నారు. వేసవిలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నందున నీరు అధికంగా సేవించాలని, ఎండకు బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. వివిధ సమస్యలపై 60 ధరఖాస్తులు అందగా వాటని క్షుణంగా పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేశారు. పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామానికి చెందన మంగమ్మ ఇందిరమ్మ ఇళ్లు కోసం ధరఖాస్తు అందజేశారు. దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తోరిపూరి రాములు తన భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లింగాలఘనపురం మండలం కళ్లె గ్రామానికి చెందిన ఆరే లక్ష్మి నర్సమ్మ తన నలుగురు కుమారులు ఆస్తి మొత్తం వారి పేరు మీద చేసుకున్నారని, తన పోషన కూడా చూడడం లేదన కొంత భూమి తన పేరు మీదకు మార్చాలని కోరారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డుకు చెందన బిర్రు మల్లేష్ 15 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటున్నానని వీవర్స్ కాలనీలో 100 గజాల స్థలం ఉన్నందున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరు. పలు సమస్యలపై 60 మంది కలెక్టర్‌కు ధరఖాస్తులు అందజేశారు. ఆర్‌డిఒ గోపిరాం, డిఆర్‌డిఒ వసం త,డిపిఒస్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, డీడబ్ల్యూ ఫ్లోరెన్స్, డిఎఒ రామారావునాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుష్కరాల పనులకు ఈ నెల 10 డెడ్ లైన్

జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళేశ్వరం క్షేత్రంలో సోమవారం విఐపి ఘాట్,సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. క్షేత్రంలో ఈ నెల15 నుండి 26వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనకు చేపట్టిన ఏర్పాట్ల పనులు ఈ నెల 10వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు పనులు మంగళవారం నుండి జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా॥ మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ , ఎంపిడిఒ వెంక, దేవాలయ ఇఒ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం ఇక పూర్తిగా డిజిటలైజ్

**ప్రజాపక్షం/గూడూరు:** వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటల్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్లుందని అందుకోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు.సోమవారం గూడరు మండల కేంద్రంలో ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చి ప్రతి రైతుకు 14 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని అన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు తనకున్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ హిస్టరీ నిర్మించబడుతుందని రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆదర్శంగా అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏరకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని కేవలం రెవెన్యూ శాఖ వద్ద భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా రణమాఫి తాహసిల్దార్ రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం తేదని తెలిపారు. రైతు విశిష్ట సంఖ్యను పోందుటకు మీ ఆదాయం మురియు యాజమాన్య పాస్ పుస్తకం ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకోని సమీపంలో వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారులుకు సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ కోరారు.

## విద్యార్థులకు అభినందన



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** 2024–25 ఎస్ఎస్‌సీ జెడ్పీహెచ్ఎస్ కామారెడ్డిగూడెం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాజేంద్రకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మమత, మాజీ ఎంపీటీసీ జాకీర్ హుస్సేన్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణ్‌జి విద్యార్థులను అభినందించారు. మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన మూడ ఐశ్వర్య, మధుప్రియ, సంపత్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేజియాకు రూ.5వేలు అందజేత



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎస్ఎస్‌సీ ఫలితాలలో మండలం టాపర్‌గా నిలిచిన చిన్నమడూర్ పాఠశాల విద్యార్థిని గడ్డం కేజియాను కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ (జీఎన్‌కే) బాలికకు ప్రోత్సాహకంగా రూ.5వేలు అందజేసి సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు జోగేశ్వర్, పాఠశాల మాజీ చైర్మన్ నరసయ్య, నాయకులు సంతోష్, అంజయ్య, లక్ష్మి, అర్జున్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జివిఆర్ఆర్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో సోమవారంమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సివిల్‌ఆస్పత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసిగొర్రె సాగర్‌యాదవ్,పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతిరెడ్డి,వర్కింగ్‌ప్రెసిడెంట్ పిట్ట సురేష్‌ఉన్నరు.

## జన, కులగణనలతో వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రధాని నరేంద్ర మోదీ జనగణనతో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్‌లు అన్నారు. నర్సంపేటపట్టణంలోని వరంగల్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జనగణన,కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం, ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువన్నారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, వారందరికి లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బిఆర్‌టియుజిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. సోమవారం ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథి బిఆర్‌టియూజిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటితకార్మికులు సమ్మె చేయబోతున్నారని, ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య, కార్యదర్శిగా ఎండి అజీమ్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, కమిటీ సభ్యులుగా అన్నెబోయిన రాజు, సారయ్య, రాజు, మహేందర్,నర్సయ్య, శ్రీను, భద్రు, పాషా పాల్గొన్నారు.



## సామాజిక ఐక్య పోరాటాలే సమస్యలకు పరిష్కారం

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టివేయబడుతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులునర్రప్రతాప్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబూరావు, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు ఐతం నగేష్, ఎగ్గని మల్లికార్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతిని విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/గూడూరు:**మచ్చపూర్‌లో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యునుడు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఎంసిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ పిలుపునిచ్చారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ వాల్పోస్టర్నుల ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ తెలంగాణ పల్లెల ప్రజల దశబ్దాలుగా దొరల భూస్వాముల దోపిడీలకు అసమానతులకు వెట్టి చాకిరికి బలవుతున్న సమయంలో వ్యక్తి చాకిరినిర్మూలన కోరకు భూస్వాముల ఆగడాలు నశించాలని దున్నేవానికి భూమి కావాలని ఆంధ్ర మహాసభ పిలుపునివ్వడం జరిగింది.ప్రపంచం గర్వించదగ్గ జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం భూమి బుక్తి విముక్తికై సాగుతున్న మహత్తర పోరాటంలో మన కామ్రేడ్ ఓంకార్ అమోఘమైన పాత్రను పోషించారని ఆయన జన్మించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శతజయంతి వార్షికోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరం పాటు సభలు సమావేశాలు ఆయన జ్ఞాపకార్థం చేపట్టాలని రాష్ట్ర కమిటి పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగానే ఈ నెల 17 న ఓంకార్ భారి స్తూపం మచ్చాపూర్ లో ప్రారంభం బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకలు బందేలా వీరస్వామి కటకంబుచ్చి రామయ్య గుండ గాని సత్తయ్య చంద్రయ్య బిసత్యం తదితరులు పాల్గోన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామపంచాయతీ పరిధిలోని కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ కమిటి అధ్యక్షుడు కోండూరి మాయన్న గుప్తకు కొన్ని రోజుల క్రితం కాలుకు ఆపరేషన్ జరిగింది.ఆయనను గూడూరు మాజీ ఎంపిపి సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాష సోమవారం పరామర్శించారు. మండల సినియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న హెచ్ శివ మాజీ సీటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ బండారి యుగేందర్ గోడుగు మునేష్ తదితరులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ములుగు ఎమ్మెల్యే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు అంబేద్కర్ కమిటి చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాష గూడూరు వార్డు సభ్యుడు హెచ్ శివ తదితరులు పాల్గోన్నారు.

## మ్యూనికేటివ్ ఇంగ్లీష్‌పైన దృష్టి

**ప్రజాపక్షం/ నర్సంపేట :**మ్యూనికేటివ్ ఇంగ్లీష్ పైన దృష్టి పెట్టాలని నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేటలోని సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల సెమినార్ హాల్‌లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో సోమవారం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య మాట్లాడుతూ భావి భారత నిర్మాతలు అయినటువంటి బాలబాలికలందరూ ఆంగ్లభాష పైన పట్టు సాధించాలని అన్నారు.ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్న బాల బాలికలు అందరికీ ప్రశంసా పత్రాలను ప్రధానం చేసి, సంఘమిత్ర యూత్ సభ్యులను అభినందించారు. బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) మాట్లాడుతూ యువత రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాల నిండిన తర్వాత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.గోగుల ప్రభాకర్‌రెడ్డి, స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ హనుమంతరావు, అడ్వకేట్ బీబీషా, అధ్యక్షులు గొంగళ్ళ అశోక్, పిడుగు కమల్, చేపూరి ప్రశాంత్, షేక్ బాబర్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## సోమన్నను దర్శించుకున్న నేతలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామిని సోమవారం కాంగ్రెస్ నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, భరత్ చందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, అబ్బర్వర్లు బైకిని లింగం యాదవ్, కె రవళి రెడ్డి స్వామివారిని పూజాపూర్వకంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు

ఎంఇఓ బుచ్చయ్య

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని తొర్రూరు హైస్కూల్, చెర్లపాలెం, మాటేడు, అమ్మాపురం, హరిపిరాల హైస్కూల్‌లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతుల్లో ఇండోర్ గేమ్స్, ఆటలు, పాటలు, స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ మ్యాథమేటిక్స్ స్కిల్స్, సైన్స్ ఎక్స్పెరిమెంట్స్, డ్రాయింగ్ స్కిల్స్, డ్యాన్స్, వాలీబాల్, షటిల్ గేమ్స్ ఆటలతో పాటు ఇతర ఆటలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, జెల్ల లక్ష్మి నారాయణ, బి.వెంకటేశ్వర్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, సంజయ్, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా 'పద్మశాలి'ల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** శ్రీ భద్రకాళి భద్రేశ్వరుని శ్రీ భద్రకాళి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పద్మశాలి కులస్తులు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకూని పద్మశాలి కులస్తులు భద్రకాళి ఆలయానికి చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ దంపతులు హాజరుకాగా పూజా కార్యక్రమాలకు ఆహ్వానించారు ఆలయ ఈవో భారతి. సన్నాయి వాయిద్యాల నడుమ పద్మశాలి కులస్తులు జై మార్కండేయ నినాదాలతో ఆలయంలో ప్రదక్షణ చేసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు



భద్రకాళి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని మనసారా వేడుకున్నారు. భద్రకాళి అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమాభిషేకం, పూలాభిషేకం, తేనాభిషేకం, పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని వేడుకున్నారు. అనంతరం ఆలయ ఆహారంలో చేపట్టిన ఉయ్యాల సేవలో పద్మశాలి కులస్తులు పాల్గొని పూజలు చేశారు. అలాగే సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు పద్మశాలి మహిళలు పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం పద్మశాలి కులస్తులు సామూహిక అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కుసుమ సతీష్, హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులి కంటి రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వేణుగోపాల్, గోరంటాల రాజు, శ్యామ్, సాంబారి సమ్మా రావు,దిడ్డి రమేష్, చిప్ప వెంకటేశ్వర్లు, వేముల సదానందం, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# మంచినీటి సదుపాయం కల్పించండి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** ఇంటింటికి నల్లానీళ్లు అని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం సదుపాయాన్ని పాలంపేట ఎస్సీ కాలనీలో దళితులకు అందించకపోవడం చాలా విచారకరమని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వెంకటాపూర్ మండలం అధ్యక్షులు ఎనబోతుల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఉన్నటువంటి పాలంపేట గ్రామంలో దళితులకు మరీ ఈ సదుపాయం కల్పించకపోవడం దళితుల పట్ల పాలకుల నిర్లక్ష్యమన్నారు. యునెస్కో గుర్తింపు ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కృషి చేస్తున్న పాలంపేట గ్రామంలో దళిత వాడల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు నాగార్జున,ప్రధాన కార్యదర్శి లతాసాగర్, కార్యదర్శి పులాల రమేష్, అధికార ప్రతినిధి కుమారస్వామి పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవి దళితులకే ఇవ్వాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఈసారి దళితులకే అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అధిష్టానాన్ని కోరారు.సోమవారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య పాల్గొన్నారు. రాజభద్రయ్య మాట్లాడుతూ గత చాలాకాలంగాకాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ పార్టీ కష్ట కాలాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటే దళితులు ఉన్నారని తెలిపారు.అధిష్టానం అగ్రకుల నాయకులకు టిక్కెట్లు ఇచ్చినా..వారిని గెలుపించుకున్నా ఘనత దళితులదన్నారు. సిద్దాపురం మాజీ సర్పంచ్ జట్టి యుగంధర్,కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య,జట్టి శ్రీధర్, అర్కిల్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు.. జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** విద్యుత్ వినియోగదారులు గాలి వానలు, వర్షాకాలంలో జాగ్రత్త పాటించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని హనుమకొండ రూరల్ డిఇ సామ్యా నాయక్ అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో భద్రత వారోత్సవాలు భాగంగా భీమదేవరపల్లి కమలాపూర్ సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఇ సామ్యా నాయక్ సిబ్బందికి విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ అధికారులు, సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. భీమదేవరపల్లి ఎడిఇ రాజేశ్వర్‌రావు, కమలాపూర్ ఎడిఇ వంశీకృష్ణ, ఎఇలు లక్ష్మణ్ నాయక్, సుధాకర్, రాములు, సంపత్‌రెడ్డి,

# అండర్‌పాస్‌కు హామీ.. దీక్ష విరమణ

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి :** జనగామ పట్టంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద అండర్‌పాస్ బ్రిడ్జీ నిర్మాణం చేయాలని 101 రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో దీక్ష లు నిర్వహిస్తుండగా అధికారులు హామీ ఇవ్వడంతో పాటు ఆర్‌డిఓ గోపీరాం సమక్షంలో దీక్షల్ని విరమింపజేశారు. ఏసిరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్లలో పాటు ఎల్లంల, పెంబర్తి, సిద్దెంకి, చౌదరపల్ల, ఓబుల్ కేశవాపూర్, పెద్దరాంచర్ల, పోచన్నపేట గ్రామాలకు వెళ్లడానికి బైపాస్ రోడ్డు ఇబ్బందిగా మారిందని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. కాగా సోమవారం ఆర్‌డిఓ గోపిరాం, ఎన్‌హెచ్‌ఐ డిఈ రాజారాం, సిఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులతో చర్చలు జరిపి అండర్‌పాస్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిమ్మరసం ఇచ్చి దీక్షల్ని విరమింపజేయారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ అండర్‌పాస్‌కు సహకరించాలని కోరారు. అఖిలపక్ష పార్టీలు, ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సహకరించాలని కోరడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌కు లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. చివరకు అందరు సహకరిస్తానని హామి ఇచ్చిన సందర్భంగా వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈ ఆహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటి సభ్యులు ఆజారుద్దీన్, వెంకటమల్లయ్య నాయకులు పల్లెర్ల లలిత, బి ప్రశాంత్, అంజమ్మ, రమావత్ మీట్యానాయక్, సుమ, జి మల్లేష్, మహేందర్, రజిత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**

భూపాలపల్లి మండలంలోని గోళ్లబుద్ధరం గ్రామ పంచాయితీ నుంచి విడిపోయి గతంలో రాష్ట్రం వ్యా ప్తంగా తండాడలను నూతన గ్రామ పంచాయతీ చేసిన సందర్భంగా లంబడి తండా న్యూ కూడా గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయింది.కానీ ఇంత వరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహణకు పిల్డ్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేయలేయాలని సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ సంతోష్ నాయక్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంతోష్ నాయక్ మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు లేకుంటే ఉపాధి కూలీలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుందని, కనుక వెంటనే పిల్డ్ అసిస్టెంట్ పోస్ట్‌ను మంజూరు చేయాలని కలెక్టర్‌ను సంతోష్ నాయక్ కోరారు.

# కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఖాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:**కాంగ్రెస్‌పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేకంగా గుర్తింపు వస్తుందని, ఎవరు నిరుత్సాహ పడవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా అబ్జర్వర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, భరత్ చందర్‌రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, నయోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, అబ్జర్వర్లు లింగం యాదవ్, రవళిరెడ్డి, అలీ ఖాన్, రవిచంద్ర, నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యశ్విన్‌ను ఆదుకోండి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** అందరి పిల్లల్లాగే ఆడుకోవాల్సిన కొడుకు మంచానికే పరిమితమై, కదలలేని స్థితిలో కొడుకు పడుతున్న బాధను చూసి తల్లిదండ్రులు రోదిస్తున్నారు. వెంకటాపూర్ మండలం (రామప్ప) పాలంపేట గ్రామానికి చెందిన భీమగని వెంకటేష్ మౌనిక దంపతుల రెండో కుమారుడు యశ్విన్ (6) పుట్టినప్పటి నుండి కాళ్ళు చేతులు పని చేయక కూర్చోలేని,నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. అప్పు చేసి ఉన్నది మొత్తం అమ్మి వైద్యం (ఆపరేషన్) చేయించారు. మరింత వైద్యం కోసం మరో 3లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతాయని వైద్యులు చెప్పారు. దాతల సాయం కోసం అర్థిస్తున్నారు. దాతృత్వం చాటుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# 7న విజయోస్తు సన్మానసభ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ ఏడాది పది ఫలితాల్లో జనగామ జిల్లా మూడవ స్థానంలో నిలవడానికి ప్రధాన కారణం విజయోస్తు కార్యక్రమం అయినందున ఈ నెల 7న కలెక్టరేట్‌లో సన్మానసభ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తెలిపారు. విజయోస్తులో భాగంగా జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించడం కోసం ఈ నెల 7న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజయోస్తు సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యాశాఖపై సమీక్షలో ప్రకటించిన విధంగా జిల్లా, మండల మేనేజ్‌మెంట్ సంక్షేమ వసతి గృహాల వారికిగా 23 మంది విద్యార్థులను ఎంపిక చేస వారికి సన్మాణంతో పాటు సైకిళ్లు పంపిణీ చేయనున్నామన్నారు. 152 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు ప్రశంశాపత్రాలు అందజేఆస్తమన్నారు. సన్మాణ గ్రహీత జాబితా సామాచారం మండల, విద్యాశాఖ అధికారులకు, ప్రిన్సిపాల్స్‌కు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేడం జరిగిందన్నారు. సరియైన సమయానికి హాజరై విజయోస్తూ సభను జయప్రదం చేయాలని కోరారు.

# సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/హనుమకొండ:** సమాజాభివృద్ధి కార్యక్రమంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు కోరారు. విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేమని అన్నారు. హన్మకొండలోని భీమారంలో ఉన్న వి.ఆర్ కన్వెన్షన్ లో సోమవారం నాడు జరిగిన ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 1974 75 సంవత్సరం ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నల్సార్ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థి కావడం తో పాటుగా సమావేశానికి హాజరు కావడం ఈ సమ్మేళనానికి శోభనిచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఈ పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. 60 ఏళ్ల పిదప విశ్రాంతి తీసుకోకుండా సమాజాభివృద్ధి లో భాగస్వామి కావాలని ఆయన కోరారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థి యైన తాను ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.పూర్వ విద్యార్థులంతా తమ వయసుని పక్కన పెట్టి ఈ కార్యక్రమంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974–75 సంవత్సరపు ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులైన ప్రముఖ వ్యాపార వేత్త మామిడాల సురేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉపేందర్,1974–75 సంవత్సర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మృతిచెందడంతో ఆమె భౌతిక కాయానికి, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ద పార్థివ దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, నాయకులు కుల్ల మోహన్‌రావు, తాటికాయల రాజేందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వయోగి విశ్వంజి మహారాజ్ చేతులమీదుగా పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ చేతులమీదుగా సోమవారం ఉదయం శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నిర్మించిన శ్రీగురుపీఠంలో శ్రీదత్తాత్రేయమహాస్వామి, శిరిడిసాయినాథుల విగ్రహాల ప్రాణప్రతిష్ఠకు సంబంధించిన కరపత్రాన్ని పూజించి శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్‌కు అందజేశారు. అదేవిధంగా ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన బంగారు సహిత రాగి దత్తాత్రేయ యంత్రాలను స్వామివాజి చేతులమీదుగా పూజించి అలంకరించి మాకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు నోముల హనుమంతు తదితరులు ఉన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఎల్లాపూర్ గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అమ్మన్న గారి కృష్ణ ఆధ్వర్యంలో హోమం, నాగ దేవతా ప్రతిష్ఠ కొనసాగింది. సోమవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనము, పంచగవ్యప్రాసనము, రక్షబంధనము, అఖండదీపస్థాపన, మంటపపూజ, అభిషేకము, హోమము, నాగ దేవత స్థిర ప్రతిష్ఠ, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. మంగళ వారం అమ్మవారి కళ్యాణోత్సవము, ఓడి బియ్యం, సాయంత్రం గ్రామ గౌడ కులస్తులచే అమ్మవారికి బోనాలు సమర్పణ ఉంటుందని గౌడ సంఘం నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు సాయంత్రం మిద్దె రామాగౌడ్ కళా బృందం చే ఒగ్గు కథ చెప్పించడం జరుగుతుందని అన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఎల్లమ్మ దేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

## రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి గాదర్ల జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి గాదర్ల అశోక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శనిగరపు మొగిలి, బుర్ర మల్లేష్ గౌడ్, చిలుమల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ గోదాములపై చర్యలు తీసుకోవాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల్లో హెచ్‌పి, భారత్, ఇండియన్ గ్యాస్ సిలిండర్లను ఆన్లైన్లో బుక్ చేసుకున్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ బ్లాక్ మార్కెట్ 100 నుంచి 200 రూపాయలను అదనంగా విక్రయిస్తున్న గ్యాస్ గోదాములపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధిక ధరలకు వ్యక్రయిస్తున్న వారిపై పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ, సామాన్య జనాల నుంచి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని ఇట్టి లావాదేవీలకు సంబంధించిన విషయాన్ని ఇంతకుముందు సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఆహార వ్యాపార సముదాయలలో అధిక రేట్లకు విక్రయిస్తూ వాటిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గౌడౌన్ నిర్వాహకుల ఆర్థిక ఆగడాల అరికట్టాలని చూసిచూడనట్టు వివరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులను ప్రజా హక్కుల సంఘాలతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా బీఎస్పీ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి మురారి సదానందం నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక...ఆత్మీయ పలకరింపు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్‌లో 2003–04 సంవత్సరంలో పదవ తరగతికి చదువుకున్న పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తరువాత అపూర్వ కలయికతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్‌లో 2003–04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన నాటి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం సాంప్రదాయ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరు ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22సంవత్సరాల నాటి మధు స్మృతులను నెమరవేసుకున్నారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులు శారద హైస్కూల్ హెచ్‌ఎం టి.శారద లక్ష్మి నర్సింహారావు ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి అనుభవాలను, ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు, కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సవాలక్ష కొర్రీలు

### కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ నేతలు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడడం ఖాయం

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:**ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో సవా లక్ష కొర్రీలు పెడుతూ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకునే పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దాంన చేసిన కాంగ్రెస్ 16 నెలలు గడుస్తున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు, ఇండ్లు మంజూరి చేస్తుండగా, కాంగ్రెస్ కార్యకర్తలకే పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా 60 గజాల లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని పేర్కొంటుండడం సిగ్గుచేటు కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం అమలులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అర్హులైన పేదలను గుర్తించకుండా కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నేతలు సూచించే వ్యక్తులకే ఇండ్లు కేటాయిస్తుండడం ఎంత మాత్రం తగదని నిలదీశారు. అయితే అర్హులను గుర్తించని పక్షంలో గ్రామాల్లో నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతుండగా, నిర్వాహకులు పట్టించుకోకపోతుండడంతో ధాన్యం దళారుల పాలవుతున్నట్లు విమర్శించారు. రైతు బీమా ప్రీమియం చెల్లించక పోవడంతో వివిధ కారణాలతో మృతి చెందిన రైతుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నట్లు చెప్పారు. పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు రూ లక్షతో పాటు తులం బంగారం ఏమైందని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు రూ 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి దగ్గర నుండి మొదలుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, కాంగ్రెస్ చోటా మోటా నాయకులు ఇల్లు ఉండగానే దీపం చక్కదిద్దుకోవాలనే లక్ష్యంతో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ అధికారులతో వసూలు చేయించి దోచుకుంటున్నట్లు ఆరోపించారు. అవినీతికి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ మారిందని, వడ్డీలకే అప్పులు చేస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 420 హామీలను విస్మరించిందని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడడం ఖాయమని వివరించారు.

## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**ఉమ్మడి రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్ రాములు నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయానికి ఫర్టిలైజర్స్ క్రిమిసంహారక మందులు అధిక సంఖ్యలో వాడొద్దని, వ్యవసాయంలో నూతన విప్లవక మార్పులు తీసుకురావడం కోసం శాస్త్రవేత్తలు రైతులు సహకరించాలని, రైతులు ఒకే పంట పై ఆధారపడకుండా ఇతర చిరుధాన్యాలు ఆరుతల పంటలను పండించాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పులు చేసి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని తయారు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఆలోచన చేస్తుందని అన్నారు. గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వ్యాయామంలో ఉన్న సబ్సిడీల మళ్లీ తీసుకువచ్చి రైతులను ఆదుకుంటామని వారు అన్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని, రాలిన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి తెలియపరుస్తానని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యాయాయంలో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు శోభ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి వ్యవసాయ డివిజన్ అధికారి రాజు, నారాయణ ఏవో సోమలింగారెడ్డి, ఏఈఓ లు శ్రీలత, మౌనిక, రమ్య, రైతులు గ్రామస్తులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం

### హరితసేన జిల్లా అధ్యక్షుడు చెప్యాల రాజేశ్వరరావు

**ప్రజాపక్షం/గజ్వేల్:**సిద్దిపేట జిల్లాలో ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు హరితసేన జిల్లా అధ్యక్షులు చెప్యాల రాజేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బైలంపూర్ తాజా మాజీ ఎంపీటీసీ దుంబాల లింగారెడ్డి ఆధ్వర్యంలో అధ్యరంలో మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటాలని ఆకాంక్షించారు. ఈ అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ హరితసేన బాధ్యులు అనిల్ మొగిలి, మైలారం గ్రామ హరితసేన కోఆర్డినేటర్ బూరుగుపల్లి శ్రీకాంత్, ఆయా గ్రామాల బాధ్యులు కళ్యాణ్, రాచకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి కడియం శ్రీహరి అభివృద్ధి చేసింది శూన్యం

### మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి ఏంటో లక్ష్మి నరసింహస్వామి సాక్షిగా నిరూపించాలని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లక్ష్మి నర్సింహస్వామి దేవాలయానికి రూ.8కోట్ల నిధులను మంజూరు చేసుకోవడం జరిగిందని, కడియం ఒక్క రూపాయి అయినా తీసుకొచ్చాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో దారుణంగా విఫలమైందన్నారు. సాగునీరు ఇవ్వక, పండిన పంటలు కొనక, రైతు భరోసా ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారన్నారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మార్గదర్శకంలో తిరిగి అధికారంలోకి రావాలనే భావన ప్రజలలో స్పష్టంగా ఉందన్నారు. రాబోయే రోజులలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నాయకులు కొడారి శంకర్, పెంతల రాజకుమార్, సోమిరెడ్డి, కుమార్, కర్ణాకర్, శ్రీధర్, నరేష్, ధనుంజయ్, రాజయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమ్మర్ క్యాంపు లోగో ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అవిష్కరించారు. సందాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రైఫిల్, షూటింగ్, బాక్సింగ్ షటిల్, బ్యాట్మెంటన్ , ఉషూ పుట్బాల్ క్రీడలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు ఉచిత వేసవి శిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్న వివిధ కోచ్ లను ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అభినందించారు. బాల బాలికలకు హస్టల్ లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి కళాశాల ప్రిన్సిపల్ తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే హాస్టల్ ఏర్పాటు తన కృషి ఉంటుందని స్పష్టం చేశారు. జాతీయ షూటింగ్ క్రీడాకారుడు అభిషేక్ ను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివరాజ్, పాటిల్, సుదీర్‌రెడ్డి, అంజనేయులు ,అవినాష్, సాయి, సత్యనారాయణ ,షపి మహమ్మద్ కోటి ఆరీఫ్, శిక్షకులు,విద్యార్థులు, తల్లిదండ్రులు అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు వేలం పాట

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలోని తిగుల్ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన భూములకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కొండపోచమ్మ ఆలయ ఈఓ రవికుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన ఆరు సర్వే నెంబర్లలోని 26 ఎకరాల సాగు భూమికి ఏడాది పాటు కౌలు కోసం మంగళవారం ఉదయం 10 గంటలకు వేణుగోపాల స్వామి ఆలయం అవరణలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు పాటకు ముందుగానే 5 వేలు రూపాయాలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్ మోడల్ పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రవేశాలకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్లీవరాజు ఓ ప్రకటనలో తెలిపారు. మోడల్ పాఠశాలలో ఎంపిసి, బైపిసి. సిఈసి,ఎంఈసి గ్రూపుల్లో 40 సీట్లు ఖాలీగా ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు మే 20 లోపు అన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అర్హత పొందిన విద్యార్థుల జాబితాను 26న కళాశాల నోటీసు బోర్డు నందు ప్రదర్శించబడుతుందన్నారు. జూన్ 2 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ సర్కార్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర ప్రభ్వుం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని సిద్దిపేట నియోజక కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్.మెస్ చార్జీలు పెంపుతో పాటుగా నిరుద్యోగుల ఉద్యోగ కల్పనలో సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ముందువరలో ఉందన్నారు. సోమవారం సిద్దిపేట అబునాయక్ చిస్తి దర్గా ఫంక్షన్ హాల్‌లోజరిగిన కార్యక్రమంలో పిసిసి మైనార్టీ సేల్‌వైస్ చైర్మన్ వహిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జి హరికృష్ణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రా గానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషిచేసి..58 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మంచి కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నేత వహిద్‌ఖాన్‌ను అభినందించారు. పిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర నేత వహిద్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాంచటం ద్వారా వారిలో కొత్త ఉత్సాహం ఇస్తుందన్నారు. విద్యార్థులో మరింత రాణించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేత గంపమహేందర్‌రావు, ఏజాజ్ ఆహ్మద్, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, మార్క పద్మ, దాస అంజయ్య, వహేబ్, సూర్య, మెర్గు రాజు, నవీన్ , రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో మార్కెట్‌యారులో తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. బాధిత రైతులను కాంగ్రెస్ అత్తుఇమామ్ ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలని, రాజకీయాలు చేయవద్దన్నారు. రైతులు ఇతర పార్టీల చెప్పుతున్న మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రైతులకుఏవైన ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకవస్తే మంత్రులు, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలన అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయమని ప్రభుత్వం కాని, అధికారులు ఎక్కడ చెప్పలేదని, రైతులుఆ ఒందోళన వద్దన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా తాము చర్యలు చేపడుతామన్నారు. కాంగ్రెస్ నేతలు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసిన సమ్మర్ క్యాంపు



**ప్రజాపక్షం/గజ్వేల్:**విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను సమ్మర్ క్యాంపులు వెలికితీస్తాయని గజ్వేల్ మండల విద్యాధికారి ఎలగందుల కృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు సోమవారంతో విజయవంతంగా పూర్తి చేశారు. వేసవి కాలంలో విద్యార్థులు పక్కదారి పట్టకుండా, విద్య తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ నైతిక విలువలను పెంపొందించండ లక్ష్యంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు.మాజీ ఎంపిటిసి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, డిసెంబర్ నెలలోనే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమ్మర్ క్యాంపు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీలో విద్యార్థుల సంఖ్య పెంపుకు సహకారం కోరినట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా విద్యార్థులకు అందమైన చేతిరాత,పద్యాలు, శ్లోకాలు, బాలల యోగ, పాటలు తదితర నేర్పించడం జ రిగిందని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసాపత్రాన్ని మండల విద్యాధికారి కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు , ఎపిపిసి చైర్మన్ , వివిఒ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి



### కేంద్ర రవాణా రహదారుల శాఖ మంత్రి గడ్కరీకు ఎమ్మెల్యే జిఎంఆర్ వినతి

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** జాతీయ రహదారి విస్తరణ పనుల్లో బాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతూ కేంద్ర రవాణా రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కర్ కు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వినతి పత్రం అందించారు. బిహెచ్‌ఇఎల్ వద్దా 136 కోట్లతో నూతనంగా నిర్మించిన బిహెచ్ ఈ ఎల్ లింగంపల్లి నూతన ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్బంగా జాతీయ రహదారి విస్తరణ మూలంగా పటాన్చెరు పట్టణంలో ఎదురయ్యే ఇబ్బందులను వినతి పత్రంలో కేంద్ర మంత్రికి అందించారు. ప్రధానంగా విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన వ్యాపార కేంద్రాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు , సైతం విస్తరణ, మూలంగా కూల్చివేయాల్సి పరిస్థితుల ఏర్పడుతున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## నేటి ప్రజావాణికి 55 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** నేటి ప్రజావాణికి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. జిల్లాలలో ప్రజల సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానకి కట్టుబడి ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలు పూర్తి దృష్టి పెట్టి పరిష్కారా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఒ పద్మజ రాణి ఆర్‌డిఒ రవీందర్ రెడ్డి, సంబందిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బాలరాజ్‌కు 20వేల ఆర్థికసహాయం అందించిన చక్రధర్‌గౌడ్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రైతు బాలరాజ్ ముదిరాజ్‌ను,ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ సోమవారం పరామర్శించి,ఆయనకు 20వేల ఆర్థిక సహాయం అందించారు. సిద్దిపేట నియోజకవర్గంలో నిన్న కురిసిన ఆకాల వర్షానికి పేదరైతు బాలరాజుకు చెందిన రెండు ఎడ్లు పిడుగుపాటుకు మరణించాయి. ఈ విషయం తెలుసుకున్న చక్రధర్‌గౌడ్ ఆయనను ఓదార్చి,సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బండిపల్లి కృష్ణాగౌడ్,భానుచందర్,అరకాల శ్రీకాంత్,పసుపుల జంపయ్య,తిరుపతిగౌడ్,శ్రీకాంత్‌గౌడ్,ఆనంద్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ శ్రీనివాస్ చారి



**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం మండల తహసీల్దార్‌గా శ్రీనివాస్ చారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన బదిలీపై కొల్చారం వచ్చారు. ఇక్కడ పనిచేసిన గఫర్ మియా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆశీస్సులు పొందిన వేలూరి వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:**వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం గులాబీ అధినేత కెసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ ను కండువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వేలూరి వెంకట్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కండువా కప్పారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్‌పై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ ఎస్‌కే హమీద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సదాశివపేట వాగు వద్ద ఒక ట్రాక్టర్ పట్టుబడడంతో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం జరిగిందన్నారు. ట్రాక్టర్ యజమాని దాచేపల్లి మల్లేష్, డ్రైవర్ శేఖరయ్యలపై కేసు నమోదుచేశామన్నారు.

## వలసదారులను వెనక్కి పంపాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉంటున్న ఇతర దేశాలవారిని వెనక్కి పంపాలని తహశీల్దార్ మైపాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కిపంపాలని వినతి పత్రం అందజేశామన్నారు.నాయకులు రాంబ్రహ్మాచారి, రాం నర్సింహారెడ్డి, శ్రీనివాస్, రజనీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి



ప్రజాపక్షం/మరిపెడ: ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారంమరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ సర్వసభ్య సమావేశానికి పార్టీ పరిశీలకులు పోట్ల నాగేశ్వరావు, రవళి రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు చురుకుగా పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నరలోనే ప్రజారంజిక సంక్షేమ పథకాలు అందించడంలో రైతులకు, చేయూతనీయడంలో కాంగ్రెస్‌ముందుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు పాల్పడితే ఎవరినీ క్షమించేది లేదని విప్ హెచ్చరించారు. ఏ వ్యక్తినీ తక్కువ అంచనా వేయద్దని, ప్రతిపక్షపార్టీలో ఉన్న వాళ్ళని మన బాటలోకి తీసుకురావడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. కష్టపడ్డ ప్రతికార్యకర్తలకు కాంగ్రెస్‌పారటీలో గుర్తింపు ఉంటుందని రవళిరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధ్యయనం ముగిసినట్లేనని పోట్ల నాగేశ్వరావు అన్నారు. డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్‌కె తాజుద్దీన్, మార్కెట్ కమిటి చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలు

ప్రజాపక్షం/పాలకుర్తి: ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యేమామిడాలయశస్వినిరెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి 2025 ట్రైబల్ జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించారు. ట్రైబల్ జర్నలిస్టులు ధరావత్ అశోక్ నాయక్, దేవోజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మినోళ్లను నట్టేట ముంచిన చరిత్ర శ్రీధర్‌బాబుది

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజం

ప్రజాపక్షం/కాళేశ్వరం: మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా మేలు చేస్తాడని నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన చరిత్ర మంథని ఎమ్మెల్యే,మంత్రి శ్రీధర్ బాబుదని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరంలో సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు వాస్తవాలపై ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో పుట్ట మధూకర్ అధ్యక్షత వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్‌షాప్‌లను తొలగిస్తామని, నాలుగు వేల పించన్, మహిళలకు రూ.2500, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం ఇప్పించేలా మేనిఫెస్టో తయారు చేసి అమలు చేస్తామని ప్రజలను నమ్మించి వంచించినట్లు ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు,అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సాగునీటికి కొదవ లేకుండా బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బారాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగితే దాన్ని సాకుగా చూపి ఈ ప్రాంతంలోని పంటలను ఎండబెడుతున్నారని ఆయన ఆరోపించారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ మంత్రి ఏం చెప్పినా చేస్తానని సీఎం చెప్తున్నా ఈ నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే మంథని నియోజకవర్గ ప్రజలను వాడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామని చెప్పి ఈనాడు పంటలు సాగు చేసే భూములను లాక్కుని కాలువలు తవ్వుతున్నారని, మంచి దిగుబడి ఇచ్చే పంటలను కాదని తాము పంటలు సాగు చేసుకోవాంటూ పోలీసులతో హూకూం జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరం భూసేకరణ ఆపివేసి గ్రామసభల ద్వారా పరిశీలన చేసి పనులు చేయాలని ఆయన హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య, మాజీ జడ్పీ చైర్పర్సన్లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణీ పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింతకు ప్రాణ సంకటం

### కడుపులో దూదిపెట్టి కుట్లు వేసిన డాక్టర్

### వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రజాపక్షం/ కమలాపూర్:ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య అందించి ఆదుకోవాలని కోట్ల రూపాయలు వెచ్చించి ఆసుపత్రి నిర్మించి వైద్యులను ఏర్పాటు చేస్తే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుల పనితీరు, నిర్లక్ష్యం వల్ల ప్రసవం జరిగినప్పుడు శస్త్ర చికిత్స చేసిన వైద్యురాలు బాలింత కడుపులో కాటన్ ఉంచి కుట్లు వేసిన సంఘటన కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన వానరాసి తిరుమల ను ప్రసవం కోసం ఏప్రిల్ 27న కుటుంబ సభ్యులు కమలాపూర్ సివిల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. నొప్పులు అధికంగా రావడంతో నర్సులు ఇచ్చిన సమాచారం మేరకు వైద్యులు చిన్న శస్త్ర చికిత్స చేసి ప్రసవం చేశారు. అనంతరం కుట్లు వేసే ప్రాంతంలో కాటన్ ఉంచి కుట్లు వేశారు. అనంతరం ఆసుపత్రి నుంచి డిశార్చ్ అయి వెళ్ళారు. దీంతో తిరుమలకు కడుపులో నొప్పి ప్రారంభమైంది. మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో కుట్లు వేసిన ప్రాంతం నుంచి కాటన్ బయటపడింది. దీంతో కుట్లు పగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది. వైద్యుపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులతో పాటు పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ఆపరేషన్ సమయంలో కడుపులో కాటన్ ముక్క మర్చిపోవడం పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శమని ఆయన అన్నారు. బాధ్యత వహించిన వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళ తిరుమలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల తృతీయ ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1984–85 సంవత్సరంలో పదవ తరగతి, విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు వారి తృతీయ ఆత్మీయ సమ్మేళనాన్ని మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వనం రిసార్ట్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. 8485 బ్యాచ్ విద్యార్థుల్లో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవిలో ఉన్న మిత్రుడు మహమ్మద్ అమీర్ తన ఉద్యోగరీత్యా నెక్కొండ కు రాలేనందున తన చిన్ననాటి క్లాస్మెంట్లను అందరిని 50 మందిని కుటుంబ సభ్యులతో సహా అందరిని తన సొంత ఖర్చులతో రిసార్ట్ కు రప్పించి అక్కడ తృతీయ సమావేశం నిర్వహించారు. ఉద్యోగరీత్యా మనమందరం ఎక్కడెక్కడో ఉన్న ఇక్కడ కలుసుకోవడం ఆనందంగా ఉందని అందరికి తనవి తీర పలకరించి భవిద్యేగానికి లోనైనా మిత్ర బృందం. మహమ్మద్ ఖలీల్, పుట్ట పాక అరుణ, ఎస్.కె ఫర్హానా, బొల్లం రవి పాలకుర్తి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్, దొరగాని యాకయ్య, బొప్పాల యాదవ రెడ్డి ఒక టీం గా ఏర్పడి క్లాస్మెంట్ మిత్రులందరికీ స్పాన్సర్ ఆదేశాల మేరకు రిసార్ట్ కు చేర్చారు. హాజరైన 50 మంది కుటుంబ సభ్యులకు అతిథ్యమిచ్చి సకల సౌకర్యాలు సమకూర్చడం కార్యక్రమం మొదటి విజయంగా భావిస్తున్నట్టు వారన్నారు. ప్రతి ఏటా ఇలా అందరం కలుసుకొని మన మంచి చెడులు సాధక బాధలు తెలుసుకోవాలని తీర్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరవడం చాలా ఆనందంగా ఉందని మహమ్మద్ అమీర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం విద్యార్థులుగా పరిచయమైన మనం 55 సంవత్సరాల పైబడిన వయసులో ఉత్సాహంగా ఐకమత్యంగా ఎన్ని పనులు ఉన్నా వదులుకొని కలుసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. కుటుంబ బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని చాటినట్టుగా ఆయన అభివర్ణించారు. 8485 క్లాస్ మెంట్ మిత్రులు మహమ్మద్ అమీర్ ను సన్మానించారు. వేములపల్లి హరినాథ్, కొత్తకొండ సాగర్, గునుగుంట్ల రమేష్, మేడిద యాకయ్య, చాగంటి వెంకటయ్య, చాగంటి లింగమ్మ, పాలకుర్తి పద్మ, కవిత, మాధవి, రాధా, రాణి, తిరుమలమ్మ, నూర్జాన్, యాదవ రెడ్డి, ప్రభాకర్, సుదర్శన్, చోటేమియా, నారబోయిన యాకయ్య, రామ్మోహన్, నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/నెక్కొండ:వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు వేరే ఇతర ఇష్టమైన రంగాల్లో ముందుకు పోవాలన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని హై స్కూల్ సెంటర్లో అలాగే సూరిపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్, కరాటే, గేమ్స్, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, లలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉచితంగా వారు ఎంచుకున్న రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈఓ రత్నమాల తెలిపారు. ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ రత్నాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు, పరమేశ్వర్, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, ఐలయ్య, కుమారస్వామి, కిషన్ రావు, సుజాత,లతో పాటు కరాటే మాస్టర్లు హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్ అయుం, శ్రేష్టన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాల్‌రెడ్డిని ఆశీర్వదించిన దొంతి



ప్రజాతపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు చల్లాశ్రీపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి కేకు కట్ చేసిన శ్రీపాల్ రెడ్డి అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ని కొలువగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చల్లా శ్రీ పాల్ రెడ్డి ని ఆశీర్వదించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న యువజన నాయకుడు శ్రీపాల్ రెడ్డి అని రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు గైలక్ష్మణ్, కుసుమ చెన్నకేశవులు, చాల్ల పాపిరెడ్డి,మేరువు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాలకు న్యాయం

ప్రజాపక్షం/నెక్కొండ: దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం కుల జన గణన నిర్వహించాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు,నెక్కొండమండలభారతీయజనతాపార్టీఅధ్యక్షులు నాయిని అనూష అశోక్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా కుల జన గణనతో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని దీంతో పాటు చొరబాటు, అక్రమ వలస దారులను గుర్తించ వచ్చని ఆయన అన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీని యావత్ భారత దేశంలోని బడుగు బలహీనవర్గాలు కొనియాడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కుల జన గణన ను యావత్ భారత దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు స్వాగతించాలి.రాజకీయకోణంలోచూడకూడదనిఆయన అన్నారు. కార్యక్రమంలో శ్రీరంగం శ్రీనివాస్, అంబాల రామ్ గోపాల్, లావుడియా శ్రీనివాస్, కుడికాల సుధాకర్, రావుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో నిర్వహించాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసి రాజకీయాలకు అతీతంగా ఇల్లులేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగగా వెంకటేష్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణంలో అనేక కొర్రీలు పెడుతున్నారని ఇది సరైంది కాదని, 60 గజాల్లోనే ఇల్లు కట్టుకోవాలని, పిల్లర్లు పోసిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులు కారని చెప్పడం సరికాదన్నారు. రూ.5లక్షలు పేదలకు ఇవ్వకుండా ఇలా కఠిన నిబంధనలు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో మండల కమిటి సభ్యులు ఎల్లయ్య, నాయకులు అశోక్, ఐలయ్య, మనోహర్, రవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.